క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు



అగ్ని గుండంలో నడుస్తున్న భక్తులు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారు జామున అగ్నిగుండాల మహోత్సవాన్ని, స్వామి వారి రథోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అగ్నిగుండంపై నడిచేందుకు భక్తజనం పెద్దసంఖ్యలో తరలివచ్చారు. నిప్పు కణికలపై నడిచేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి, చైర్మన్ బస్వయ్య, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

గంధం ఊరేగింపు



గంధాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న ముస్లింలు

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని రాచకొండ గుట్టలోని హజరత్ గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సు సోమవారం ప్రారంభమైంది. మేళ తాళాల మధ్య పట్టణ కేంద్రంలోని మసీదు నుంచి గంధాన్ని రాచకొండ గుట్టలోని దర్గా వరకు ఊరేగింపు తీసుకెళ్లారు. పలువురు దట్టీలు సమర్పించి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహ్మద్ గులాం నబీ, ఎండీ అల్తాఫ్, ఇమ్రాన్, ఇస్మాన్, సులేమాన్, నవాబ్, ఎండీ రహీంషరీఫ్, అక్బర్ అలీ, నాయకులు దోనూరి జైపాల్‌రెడ్డి, ఉప్పల లింగస్వామి, జక్కలి ఐలయ్య, రమణరెడ్డి, శ్రీను నాయక్, బుజ్జి, భిక్షపతి నాయక్, ఏర్పుల సుదర్శన్, నోముల మాధవరెడ్డి పాల్గొన్నారు.

కేవీకేను సందర్శించిన కక్కిరేణి రైతులు

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన రైతులు సేవాస్ఫూర్తి ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం వారి సౌజన్యంతో సోమవారం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)ను సందర్శించారు. శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్ సుస్థిర వ్యవసాయం, వరిసాగులో నేరుగా విత్తే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. నేరుగా విత్తే విధానం ద్వారా వర్షాభావం, నీటి ఎద్దడిని అధిగమించవచ్చని, పెట్టుబడి తగ్గుతుందన్నారు. కొంతకాలంగా నేరుగా విత్తే పద్ధతిలో వరి సాగు చేస్తున్న ముక్కాముల రవిని కేవీకే అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ రైతులు కన్నెబోయిన సైదులు, బెక్కంటి మహేందర్, వేముల సైదులు, మెట్టు మధు, చిల్ల వీరాంజనేయులు పాల్గొన్నారు.

రాజాపేటలో చికెన్ మేళా



చికెన్ వంటకాలు వడ్డిస్తున్న చికెన్ షాపుల అసోసియేషన్ సభ్యులు

రాజాపేట : బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ అమ్మకాలు ఒక్కసారిగా పడిపోయాయి. బర్డ్ ఫ్లూపై ఉన్న అపోహలపై అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ పక్కన సోమవారం వెన్‌కాబ్, వెంకటేశ్వర హెచరీస్, చికెన్ షాపుల అసోసియేషన్ ఆధ్వర్యంలో చికెన్ మేళా నిర్వహించారు. 200 కేజీల చికెన్ పకోడ, 2వేల కోడిగుడ్లను పంపిణీ చేశారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అఖండ దీపారాధన, కలశస్థాపన, గణపతి పూజ, పుణ్యావచనం, ధ్వజారోహణం, జండా పూజ, రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాలకూర్ల సతీష్‌గౌడ్, నిర్వాహకులు వీరమల్ల కేశవులు, పాలకూర్ల యాదయ్య, పాలకూర్ల గిరి, సూరపల్లి జవహర్, పట్నం రాములు, సోమనబోయిన కృష్ణకుమార్, జనార్దన్‌రెడ్డి, రాజయ్య, శ్రీశైలం, వెంకటేష్, లింగస్వామి పాల్గొన్నారు.

వంగపల్లి శ్రీనివాస్‌కు డాక్టరేట్



మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన వంగపల్లి శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సోమవారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ సునందపాండే పర్యవేక్షణ లో సోషియోలాజికల్ స్టడీ ఆన్ ట్రెడిషన్ పిషరీస్ ఇన్ మహబూబ్‌నగర్ జిల్లా ఇన్ తెలంగాణ అనే అంశం పై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ లభించింది. డాక్టరేట్ పొందిన శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

నేడు టాలెంట్ టెస్టు

ఆలేరురూరల్ : మండల కేంద్రంలోని వీఆర్ కళాశాలలో జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం టాలెంట్ టెస్టు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు పేరపు ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నిధులు లేక.. పనులు జరగక

- అర్ధాంతరంగా నిలిచిన సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు
- స్లాబ్ పనులు మాత్రమే పూర్తి
- త్వరితగతిన మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని వేడుకోలు



అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్

ఆలేరురూరల్ : కూరగాయలు, పండ్లు, మాంసం ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో చేపడుతున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. గత ప్రభుత్వం సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేసింది. ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో రెండు ఎకరాల్లో సమీకృత మార్కెట్ నిర్మాణానికి 2022లో అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. సమీకృత మార్కెట్‌లో 56 దుకాణాలు వచ్చేలా డిజైన్ చేశారు. ఇందులో కూరగాయలకు 26, చికెన్, మటన్ చేపల కోసం 18, పండ్లు 8, పూల విక్రయాలకు 4 దుకాణాలు కేటాయించారు. మార్కెట్‌కు వచ్చే వినియోగదారుల వాహనాలను పార్కింగ్ చేయడానికి ప్రత్యేకంగా స్థలం ఏర్పాటు చేశారు. పబ్లిక్ హెల్త్ శాఖ, మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణలో పనులు జరిగగా నిధుల లేమితో ఆ పనులు ఇటీవల నిలిచిపోయాయి. సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభించి మూడేళ్లవుతున్న పిల్లర్లు, బేస్‌మెంట్, స్లాబ్ పనులు మాత్రమే పూర్తయ్యాయని పలువురు స్థానికులు వాపోతున్నారు.

రోడ్డుపైనే విక్రయాలు

సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో చిరు వ్యాపారులు, మాంసం దుకాణదారులు రోడ్డు వెంట విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పాటు, ఆహారపదార్థాలు, మాంసం కలుషితమవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండకు, వానకు ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా సమీకృత మార్కెట్ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

పనులు పూర్తయ్యేలా చూడాలి



పట్టణంలో సమీకృత మార్కెట్ పనులను నిధుల కొరతతో అర్ధాంతరంగా నిలిపివేశారు. ప్రస్తుతం నిలిచిన పనులు పూర్తయ్యేలా చూడాలి. కూరగాయలు, పండ్లు, పూలు మటన్, చికెన్, గుడ్లు, అన్ని ఒకే చోట లభిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరుతున్నాం.

– బైరి మహేందర్, సాయిగూడెం

నిధులు లేక నిలిచిపోయాయి



పట్టణంలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ పనులు నిధులు కొరత కారణంగానే నిలిచిపోయాయి. నిధులు మంజూరైతే మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేస్తాం. మార్కెట్ అందుబాటులోకి వస్తే ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే పనులు చేపట్టి త్వరితగతి పనులు పూర్తయ్యేలా చర్య తీసుకుంటాం.

– బి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్

సీఎం రేవంత్‌రెడ్డికి యాదగిరీశుడిపై భక్తి లేదు

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



మాట్లాడుతున్న గొంగిడి సునీత, నాయకులు

యాదగిరిగుట్ట : యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామిపై సీఎం రేవంత్‌రెడ్డికి ఏమాత్రం భక్తి లేదని, భక్తి ఉంటే ఆలయ అభివృద్ధికి నిధులు ఎందుకు కేటాయించడం లేదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి విమర్శించారు. యాదగిరిగుట్టలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. యాదగిరిగుట్టలోని తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ స్వర్ణ విమాన గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ వేడుకకు ఆలయ ఈఓ పిలిస్తే అతిథిగా వచ్చారే తప్పా.. దేవుడిపై సీఎంకు భక్తి లేదన్నారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగమైన స్తపతులను, విమాన గోపురానికి సహకరించిన దాతలను మహాకుంభాభిషేకానికి ఆహ్వానించకపోవడంతో సంస్కారహీనమన్నారు. పెద్దగుట్టలో కాటేజీలు దాతలు ముందుకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదన్నారు. యాదగిరి క్షేత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి విస్మరిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కాటంరాజు, మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్, ఆరె శ్రీధర్‌గౌడ్, యాకూబ్ పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

ఆలేరురూరల్ : పద్మశాలీలు రాజకీయంగా ఎదగాల పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమ్మర్తపు మురళీ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మార్చి 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిక్క వెంకటేశ్వర్లు, చింతకింది మల్లేశం, బింగి వైకుంఠం, ఈడెం శ్రీనివాస్, నగేష్, పాశికంటి శ్రీనివాస్, చిక్క శ్రవణ్‌కుమార్, బింగి నర్సింహులు, రాజు, బడుగు జహంగీర్, ప్రకాష్, మెరుగు శ్రీధర్, హన్మంతు, వెంకటాచలం, మార్కేండేయ, అనిత, వెంకటేష్, సిద్దులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరిటౌన్ : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు పెరబోయిన నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్, జర్నలిస్టులు సామల సిద్దులు, ఎస్కే షరీఫ్, ఆరే నరసింహ, ఇటుకల దేవేందర్ ,వనం రాజు, చింతల శివ, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- కలెక్టర్ హనుమంతరావు



బీబీనగర్ : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

బొమ్మలరామారం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్‌లో గల 126వ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులను కలిసి మాట్లాడారు. విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షించారు. 95శాతం మార్కులు సాధించిన విద్యార్థులందరికీ సైకిళ్లు బహుమతిగా అందజేస్తానన్నారు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. అంతక ముందు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు నర్సింహ, కృష్ణమూర్తి ఉన్నారు.

బీబీనగర్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హనుమంతురావు అధికారులను ఆదేశించారు. బీబీనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 125వ పోలింగ్ కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. పాఠశాలలో తరగతులు, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆధార్ సెంటర్‌ను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్, ఆర్ఐ వెంకటరెడ్డి పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో ఆంధ్ర నాయకుల పెత్తనం నడుస్తోంది

- మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : రాష్ట్రంలో ఆంధ్ర నాయకుల పెత్తనం నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడి సూచనలను సీఎం రేవంత్ రెడ్డి పాటిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ సలహాదారులుగా 12మంది ఉంటే అందులో ఆంధ్ర ప్రాంతానికి చెందినవారే 8మంది ఉన్నారని ఆరోపించారు. వాటాకు మించి కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతున్న పట్టించుకోవడం లేదన్నారు. మునుగోడు ఎమ్మెల్యేకు ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని, తనకు మంత్రి పదవి వస్తే చాలు అన్నరీతిలో ఆయన వ్యవహరిస్తున్నారని విమర్శించారు . సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, నాయకులు మాధవరెడ్డి, ఊడుగు మల్లేష్, ఎం.దయాకరాచారి, గుండెబోయిన వెంకటేష్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, తాడూరి శిరీషపరమేష్, శంకర్‌రెడ్డి, వల్లందాసు సతీష్, దేవరపల్లి గోవర్దన్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, కానుగు బాలరాజు, తొర్పునూరి నర్సింహ, కొయ్యడ శేఖర్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

చౌటుప్పల్ రూరల్: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా చీమకండ్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా తీగుళ్ల బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా చింతపల్లి వెంకట్‌రెడ్డి, మేకల శ్రీశైలం, దోర్నాల నరేష్, కోశాధికారిగా బక్క స్వామి, సహాయ కార్యదర్శిగా చెక్క యాదయ్య, గరిసే సాయికిరణ్ మరో పది మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకోవాలి

చౌటుప్పల్ : ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన యూటీఎఫ్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో కొసనం మమత, దోనూరు బుచ్చిరెడ్డి, అవ్వారు గోవర్ధన్, కుకుడాల గోవర్ధన్, కంబాలపల్లి శ్రీను, నాగభూషనచారి ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

గుండాల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో రైతు సంఘం మండల మహా సభను మండల అధ్యక్షులు ఉప్పల కొమురయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రైతు సంఘం మండల అధ్యక్షుడిగా బోయిని బక్కయ్య, ఉపాధ్యక్షుడిగా బద్దుల స్వామి, మండల ప్రధాన కార్యదర్శులుగా కొమురయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, చెక్క వెంకటేష్, కె.హరిశ్చంద్ర, పడకంటి సత్యనారాయణచారి, జోసఫ్, స్వామి, భిక్షం, బాలనర్సయ్య, ఆంధ్రయ్య, చంద్రయ్య, బత్తుల శ్రీను పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని మెహర్‌నగర్ గ్రామానికి చెందిన ఆకుల మోహన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పోచంపల్లి జెడ్పీ హైస్కూల్ 1992– 93 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.40వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుర్కంటి జంగారెడ్డి, కాసుల నర్సింహ, మైల ఐలయ్య, యాట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన కొడెం భాస్కర్, పచ్చర్లబోడు తండాకు చెందిన గుగులోత శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ పరామర్శించి రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమేష్, మాజీసర్పంచ్ అశోక్, భగవాన్, కోనూరు ఆంజనేయులు నాయకులు మైసయ్య,సత్యనారాయణ, శంకరయ్య, పెంటయ్య, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని అరూరు గ్రామానికి చెందిన పోలేపాక ఎట్టయ్య ఇటీవల మృతిచెందాడు. తుమ్మల నర్సయ్య సేవా సమితి సభ్యులు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి, లింగయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురిపై కేసు

మోత్కూరు : అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను సోమవారం పోలీసులు పట్టుకు న్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు కట్ట, పో తాయిగడ్డ చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తుండగా బెల్టు షాపుల్లో విక్రయించేందుకు అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.15వేల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నాగరాజు తెలిపారు.

మంటలార్పిన పోలీసులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్‌లో గల రైస్ మిల్ సమీపంలోని పది ఎకరాల్లో సోమవారం మధ్యాహ్నం మంటల వ్యాపించాయి. గమనించిన స్థానికులు 100 కాల్ చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వాటర్ ట్యాంకులు తెప్పించి మంటలార్పారు.

జోజికి సన్మానం

మోత్కూరు : కాంగ్రెస్ అడ్డగూడూరు మండల అధ్యక్షుడిగా నియామకమైన చౌళ్లరామారం మాజీ సర్పంచ్ నిమ్మనగోటి జోజిని సోమవారం మోత్కూరు మండల నాయకులు శాలువా కప్పి సన్మానించారు. సన్మానించిన వారిలో మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మధు, జోసఫ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

చర్చి నిర్మాణ పనులు నిలిపివేయాలని వినతి

మోటకొండూర్: మండలంలోని మాటూర్ గ్రామంలో దుర్గామాత ఆలయం ఎదురుగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణ పనులను నిలిపి వేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ నాగదివ్యకువినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో బీజేపీ కిసాన్ మోర్చారాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి పడమటి జై హనుమాన్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమల రెడ్డి, రవీందర్, జితేందర్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

దొడ్డమోని చంద్రంయాదవ్‌కు నివాళి

భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, భువనగిరి మార్కెట్ మాజీ డైరెక్టర్ దొడ్డమోని చంద్రంయాదవ్ ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, సార సరస్వతీబాలయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశం, కందాడి భూపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, దొడ్డమోని సృజన్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మోత్కూరు : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం పాలడుగు గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, చంద్రయ్య, సోమరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని ప్రచారం



భువనగిరి : జాగృతి కళాశాల అధ్యాపకులను ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : ఉమ్మడి వరంగల్ – ఖమ్మం– నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. స్థానిక జాగృతి డిగ్రీ కళాశాల, ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను కలిసి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ నియోజకవర్గ ప్రబారి వట్టిపల్లి శ్రీనివాస్, బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు పోతంశెట్టి రవీందర్, నర్లనర్సింగ్‌రావు, చందా మహేందర్ గుప్తా, వేముల అశోక్, సుర్వి శ్రీనివాస్, మాయ దశరథ, ఉమాశంకర్, వైజయంతి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఉమ్మడి వరంగల్ – నల్లగొండ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని పోచంపల్లి, పెద్దగూడెం, జూలూరు, ఇంద్రియాల, వంకమామిడి, జిబ్లక్‌పల్లి, జలాల్‌పురం ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులను కలిసి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, ఎమ్మెల్సీ ఎన్నికల రూరల్ ఇంచార్జ్ గుర్రాల శ్రీకాంత్, ఉపునూతుల నర్సింహ, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, పల్లెకాడి బస్వయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఉమ్మడి వరంగల్ – ఖమ్మం– నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ కోరారు. సోమవారం మండలంలోని మల్యాల కేజీబీవీ, మోడల్ స్కూల్, మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని జెడ్పీ హై స్కూల్‌లలో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులను కలసి సరోత్తం రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ కుమార్ జాదవ్, సీనియర్ నాయకులు రంగారామాగౌడ్, జగ్గర్ల ఆనంద్ గౌడ్, వేముల నరేష్, రవీందర్ రెడ్డి, రవి శంకర్, కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్, బైరగోని మహేష్ గౌడ్, పాముల పర్తి నరేష్ చారి,బొల్లంపల్లి నర్సింహా రెడ్డి, భీమరి రాజు, సాయి, గూలారి నర్సింహ, భాస్కర్, పాండు, గణేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : ఉమ్మడి నల్లగొండ– ఖమ్మం– వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులను కలిసి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, నాయకులు కందుకూరి ప్రకాష్, మల్లేషం, జినుకల దశరథ, విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం




స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని నేలపట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుమలత, ఉపాధ్యాయులు సుజాత, శ్రీవాణి పాల్గొన్నారు.

ఎండిన పంట పొలాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను సోమవారం సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శిగా వేముల భిక్షం మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులు అప్పుల పాలవుతున్నారని విమర్శించారు. పంటలు ఎండి పోయిన రైతుల కు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలన్నారు. ఆయన వెంట రైతు సంఘం మండల నాయకులు సంగపాక మారయ్య, ఏపూరి బుగ్గరాములు, మల్లెల శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.




ఎండిపోయిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

విద్యారంగ సమస్యలపై పోరాటం

మోత్కూరు : విద్యారంగ సమస్యలపై పోరాటం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరులో ఎస్సీ, బీసీ బాలుర, బాలికల వసతి గృహాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జా ని, నవీన్, చందు తదితరులున్నారు.

నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు



ఉత్సవాలకు ముస్తాబైన శివాలయం

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామంలో గల అతి పురాతనమైన త్రికుటా శివాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మంగళవారం గణపతి పూజ, పుణ్యావాహచనము, పంచగవ్య ప్రాశన, రక్షా బంధన, రుత్విక్ వరుణ, దీక్షాధారణ, నవగ్రహ మండపారాధన, ఏకాదశ రుద్ర కలశ స్థాపన, నీరాజన మంత్ర పుష్ప తీర్థ ప్రసాద వితరణ, 26న అవాహిత మండప పూజలు, అష్టోత్తర కలశ పూజ త్రికూటేశ్వర స్వామికి కలశాలతో అభిషేకం, శిఖర ప్రతిష్ట, రాత్రి ఏడు గంటలకు పార్వతి పరమేశ్వరుల కల్యాణం, రాత్రి 12గంటలకు లింగోద్భవ కాలంలో స్వామి వారికి అభిషేకం, 27న మూల మంత్ర, రుద్ర, నవగ్రహ హోమాలు, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ, స్వామి వారి ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తా యి. కాకతీయుల కాలం నాటి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామానికి చెందిన మోతె పిచ్చిరెడ్డి–పూలమ్మ దంపతులు ఆలయాన్ని పునర్నిర్మించారు.

ఉత్సాహంగా వీడ్కోలు సమావేశాలు



భువనగిరి : శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సోమవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాపిరెడ్డి, పూర్వ విద్యార్థులు సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, వివేకానంద, అధ్యాపకులు ఆంజనేయులు, రాధిక పాల్గొన్నారు.

గాయత్రి కళాశాలలో..

శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మల్లేశం. అధ్యాపకులు శ్రీకాంత్, వేణురెడ్డి, మురళీ, రమేష్, ప్రవీణ్, పట్టాబీ, సత్యనారాయణ, నవీన్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకులంలో సోమవారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరోజమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు